# ఆనవాయితీ

-వారణాసి రామకృష్ణ




తూరుపు తెల్లవారింది. రాజకీయపక్షులన్నీ మూకుమ్మడిగా పార్టీ ఆఫీసు ఆవరణలో వాలాయి. అసలే ఎన్నికల కాలం! పైగా పార్టీ అధ్యక్షుడు తెల్లవారుఝామునే లేచి స్వయంగా ప్రతినేత చరిత్రా కంప్యూటర్లో కెక్కించి తిరిగేసి బోర్లించి చూస్తూ నియోజకవర్గాలవారీగా టిక్కెట్ల పంపిణీ కార్యక్రమం కొనసాగిస్తున్నాడు. దాంతో పార్టీ ఆఫీసంతా కోలాహలంగా కరెక్టుగా చెప్పాలంటే కోకో కోలాలతోబాటు హాలాహలంగా మారిపోయింది.

పార్టీ అధ్యక్షుడు లోన ఏసి గది లో కూర్చున్నాడు. చుట్టూతా పదిమంది దాకా స్క్రీనింగ్ కమిటీ సభ్యులు కూర్చున్నారు. వాళ్ళేదో సీరియస్‌గా మాట్లాడుతుండగా గదిలోకి రివ్వుమని ఓ రాజకీయ పక్షి వాలి, తన నియోజక వర్గంలో ఎంత అభివృద్ధి జరిగిందో తనెంత కష్టపడి, శ్రమపడి పాటుబడుతున్నాడో ఏకరవు పెడుతూ -

"సార్! ఎలాగైనా టిక్కెట్టు నాకే ఇవ్వాలి సార్!" దీనంగా చెప్పాడు.

"అలాగే! పరిశీలిస్తాం!" కమిటీ సభ్యుడు హామీ ఇచ్చాడు.

మళ్ళీ తలుపు మూసుకుని తిరిగి తెరుచుకోగానే - ఓ శాల్తీ ప్రవేశించి వెక్కిళ్ళు పెడుతూ ఏడవసాగాడు.

అధ్యక్షుడు ఆందోళనగా అతన్ని చూసి "అరెరె, ఏమయిందయ్యా?" అడిగాడు.

"ఏం చెప్పమంటారు సార్! మీరుగానీ ఈసారి నాకు టికెట్ ఇవ్వకపోతే పరువుపోతుంది! పరువుపోయాక నేను బ్రతకను! ఆత్మహత్యే గతి... సార్! గుర్తుంచుకోండి ఆత్మహత్యే!" అంటూ గట్టిగా ఏడుస్తూ బైటికెళ్ళిపోయాడు.

కమిటీ సభ్యుడు నిర్ఘాంతపోయిన వాడల్లా తేరుకుని "కొంపదీసి పార్టీ టిక్కెటివ్వలేదని అంతపనీ చేస్తాడా ఏంటి?" కంగారుగా అన్నాడు.

"ఆ.... డోంట్‌వర్రీ! దూకుతా దూకుతా అన్న సవతేగానీ దూకింది లేదని సామెత వినలేదూ!" నవ్వేస్తూ మరో సభ్యుడు అన్నాడు.

"ఇంతకీ టిక్కెట్టెవరికిద్దామని డిసైడ్ చేశారు?" పార్టీ అధ్యక్షుడ్ని అనుమానంగా చూస్తూ మరో సభ్యుడు అడిగాడు. దానికి సమాధానం ఇవ్వకుండా అధ్యక్షుడు పాయింట్లు నోట్ చేస్తూ మార్కులు వేస్కుంటూ చకచకా కంప్యూటర్ కీబోర్డు మీటలు నొక్కసాగాడు. ఇంతలో తలుపు ఊడొచ్చేలా శబ్దం.... అందరూ ఉలిక్కిపడి చూశారు. భయంకరమైన ఓ భారీ పర్సనాలిటీ ప్రవేశించింది! ప్రవేశమే తరువాయి... అంతటి భారీ విగ్రహం కుదేసినట్టుగా పార్టీ అధ్యక్షుడి కాళ్ళ దగ్గర పడింది. పడటమే తరువాయి... అధ్యక్షుడి కాళ్ళు పట్టుకు గుంజుతూ గట్టిగా రంకెలు పెట్టసాగింది.

ఊహించని ఈ సంఘటనకి బిత్తరపోయిన అధ్యక్షుడు "అరెరె... ఏమిటయ్యా ఇది...లేలే" అన్నాడు. అనగానే శాల్తీ అంత తేలిగ్గా లేస్తుందా? లేదు. మరింత గట్టిగా వాటేసుకుని ఏడవసాగింది. అధ్యక్షుడి చెవుల్లో రైలింజన్ల మోత మోగింది. ఉక్కిరిబిక్కిరి అవుతూ-

"చస్తానయ్యా బాబూ! నీకు టిక్కెట్టు గ్యారంటీ- నాదీ హామీ ఇకలే" అన్నాడు. అయినా శాల్తీ వదల్లేదు. అధ్యక్షుడు పళ్ళ బిగువున బాధని బిగపట్టుకుని పైకి నవ్వుతూ-

"టిక్కెట్టుకోసం ఇంత సీన్‌తో ప్రయత్నించేవాడ్ని నిన్నొక్కడ్నే చూస్తున్నాను లేలే!" అన్నాడు. "లేదు సార్... వద్దుసార్" అంటూ శాల్తీ మరింత బలంగా కాళ్ళు పట్టుకుంది. దాంతో అధ్యక్షుడి కళ్ళు బైర్లుక్రమ్మి-

"ఇదిగో.... నా మాటంటే మాటే! నీకు పార్టీ టిక్కెట్ గ్యారంటీ... నన్నొదులు ముందు!"

చెప్పినా అతను పట్టు సడలించలేదు సరికదా మరింత బిగించి

"నేను టిక్కెట్టు కోసం రాలేదు సార్!" అంటూ

గట్టిగా అరిచాడు. అధ్యక్షుడికి మూర్ఛ వచ్చినంత పనయింది. వీడెవడో... ఎందుకొచ్చాడో... టిక్కెట్టుకోసం కాదని ఎందుకంటున్నాడో...ఏమీ అర్థంగాక నొప్పి ఓర్చుకుంటూ..

"ఎవడయ్యా ఇతనింతకి?" కమిటీ సభ్యుడ్ని అడిగాడు.

"సత్తిపండు సార్! క్రితం సారి మన పార్టీ తరపున గెల్చిన ప్రసూనలక్ష్మికి మొగుడండీ! ఈ మధ్యన ఆవిడ చనిపోయింది గదా.... బహుశా పెళ్ళాం పోయిందని మరోసారి తమరికి గుర్తు చేసి మీ సానుభూతి కోసం వచ్చుంటాడు!"

"వీడి సిగదరగా! కాళ్ళు విరిచేస్తున్నాడు. పొట్టలో పొడిచేస్తున్నాడు. అరెరె.... లేలే... నీ పెళ్ళాం అదే మా పార్టీ శాసనసభ్యురాలయిన శ్రీమతి ప్రసూనలక్ష్మిగారి మరణం పట్ల సంతాపాన్ని ప్రకటిస్తున్నాను! లేవయ్యా ఇంక!" అధ్యక్షుడు కోపంగా అన్నాడు.

అయినా సత్తిపండు కాళ్ళు వదల్లేదు. దాంతో అధ్యక్షుడు బాధగా మొహం పెట్టి "సరే... తీవ్రమైన దిగ్భ్రాంతినీ వ్యక్తం చేస్తున్నాను. ఇకలే" అన్నాడు.

అయినా అతగాడు కాళ్ళు వదల్లేదు. ఏడుపు ఆపలేదు.

"ఇదేంటయ్యా తీవ్రమైన దిగ్భ్రాంతిని వ్యక్తం చేసినా లేవడేంటి?" భయంగా అన్నాడు. ఇంతలో కమిటీ సభ్యుడు అధ్యక్షుడి మెడపట్టి లాగి అతని చెవిని తన నోటి దగ్గరగా తీసుకువచ్చాడు. ఈ చర్యకి మరింత భయపడ్డ అధ్యక్షుడు -

"ఇదేంటయ్యా బాబూ.... కొంపదీసి నువ్వు మెడలు విరిచేసి చెవులు కొరికేస్తావా ఏంటి?" వణుకుతూ అన్నాడు.

"అది కాదు సార్! మీకో బ్రహ్మాండమైన రహస్యం చెప్దామని"

"దానికి ఈ లెవిల్లో చెవులూడి చేతులోకొచ్చేలాగా లాగి చెప్పాలా? సరే...సరే చెప్పు త్వరగా" విసుగ్గా అన్నాడు.

"మరేం లేదు సార్. సాధారణంగా మన రాజకీయాల్లో అధికార ఎమ్మెల్యే చనిపోతే ఆ స్థానంలో ఏమీ తెలీని వాజమ్మ అయిన అతగాడి తమ్ముడ్ని కానీ భర్తపోయిన దుఃఖంలో ఉన్న అతని పెళ్ళాన్ని కానీ లేదా కనీసం బీడీలు కాలుస్తూ బ్లాక్‌లో టిక్కెట్లమ్మే అతగాడి కొడుకుని కానీ..." కమిటీ సభ్యుడి మాట పూర్తి కాకమునుపే అతని నోరు నొక్కేస్తూ అధ్యక్షుడు అలా వాళ్ళ ఏడుపు వాళ్ళని ఏడవనీకుండా రాజకీయాల్లోకి లాక్కొస్తుంటాం!"

"అర్థమయింది లేవయ్యా! ఆనవాయితీ తప్పకుండా ఈసారి ప్రసూనలక్ష్మి మొగుడికి పార్టీ టిక్కెట్ ఇద్దామని నీ ఆలోచన... అంతేనా?" విసుగ్గా అన్నాడు. ఓర్నీ.... మనసులో మాట ఎంతలా పట్టేశాడు! అందుకే ఇంత త్వరగా పార్టీకి అధినేత అయిపోయాడు. కమిటీ సభ్యుడు ఆశ్చర్యంలోంచి తేరుకోలేకపోయాడు. వెంటనే అతనికి మరో విషయం కూడా గుర్తొచ్చింది. దాంతో హడావిడిగా

"మరో విషయం సార్! ప్రతీసారీ మొగుళ్ళు చచ్చిపోతే పార్టీ టిక్కెట్లు పెళ్ళాలకిస్తున్నాం! కానీ ఈసారి మాత్రం పెళ్ళాం చనిపోయింది కనుక మొగుడికిస్తున్నాం!" గొప్ప విషయాన్ని తాను కనుగొన్నట్టు ఆనందంగా చెప్పాడు.

"అయితే ఇతనికి పార్టీ టిక్కెట్టు ఖాయం చెయ్యమంటావు" అంటూ అధ్యక్షుడు కంప్యూటర్ బటన్ మీద వేలు పెట్టే ప్రయత్నం చేశాడు. చప్పున సత్తిపండు చేతిని బలంగా వెనక్కి లాగి "వద్దు సార్... అంత పని చెయ్యకండి సార్!" అన్నాడు.

"ఏంటయ్యా నీ గోల?" అధ్యక్షుడికి అసలు విషయం అర్థం కాలేదు. సత్తిపండు మళ్ళీ రెండో రౌండు కాళ్ళు పట్టి గుంజుతూ, ఏడుపు స్థాయి పెంచుతూ.

"ఏం చెప్పమంటారు సార్. ఎప్పుడైతే నా పెళ్ళాం పోయిందో అప్పుడే నాకు మీరిలాంటి నిర్ణయం తీసుకుంటారని అర్థమైంది. అందుకే శ్రీకాకుళం నుంచి అర్జంటుగా పరుగెత్తుకొచ్చాను. వద్దు సార్. నా పెళ్ళాం టిక్కెట్టు నాకివ్వకండి సార్!" దీనంగా అన్నాడు. వెంటనే కమిటీ సభ్యుడు కల్పించుకుంటూ

"అదేంటయ్యా అలా అంటావ్! ఇది రాజకీయాల్లో విధిగా పాటించాల్సిన నియమం!" అన్నాడు.

"కాదుటండీ! ఇది సామాజిక న్యాయం కూడానూ!" మరొకాయన బలపరిచాడు.

"ఇంకా మాట్లాడితే దీన్నెవరూ కాదనలేని రాజకీయ ఆనవాయితీ సూత్రం!" గట్టిగా అన్నాడా సభ్యుడు.

"అదే సార్ నేనూ చెప్పేది! మీరు ఈసారి ఈ ఆనవాయితీల్ని మరింత బాగా పాటించేందుకు గానూ దయచేసి నాకు టిక్కెట్టివ్వొద్దు సార్!" దీనంగా ఏడుస్తూ చెప్పాడు సత్తిపండు.

"ఇదెక్కడి గోలయ్యా బాబూ! అందరూ టికెట్ కావాలని ఏడుస్తుంటే నువ్వేంటి వద్దని ఏడుస్తున్నావ్" అధ్యక్షుడికి చిరాకు ఎక్కువైంది.

"అంతా వివరంగా చెప్తాను సార్! కానీ టిక్కెట్టు నాకివ్వనని వాగ్దానం చెయ్యండి సార్! ప్లీజ్... టిక్కెట్ నాకొద్దు సార్" కన్నీళ్ళు తుడుచుకుంటూ లేచి చేతులు పట్టుకున్నాడు గట్టిగా.

"సరే! పోనీ ఈసారికి కొత్తవాళ్ళకి టిక్కెటిచ్చి ప్రోత్సాహిస్తే ఎలా ఉంటుంది?" మరో సభ్యుడు అన్నాడు. ఆమాటకి పండిపోయిన తన తలని చేత్తో నిమురుతూ

"ఇప్పుడతనికి కాక వేరే ఎవరికి ఆ నియోజకవర్గంలో టిక్కెట్టిచ్చినా మన పార్టీకి పరాజయం తప్పదు!" ఓ మేధావి సభ్యుడు అన్నాడు.

"అదెలాగండి?"

"అదంతేనయ్యాబాబూ! పెళ్ళాం స్థానంలో బ్రతికున్న మొగుడికి టిక్కెట్టివ్వకపోతే మనం



**మనుష్యులు - మమతలు**

"నటీనటుల నటనలో దమ్ముండాలే గాని ప్రేక్షకుల్ని సమ్మోహితుల్ని చేయడానికి నటీనటులు వెర్రి తలలు వేయనవసరం లేదు అంటున్నాడు సీనియర్ నటుడు జగ్గయ్య. 'మనుషులు - మమతలు' చిత్రంలో భర్తని మార్చేందుకు ఓ సన్నివేశంలో అనుకూలవతి అయిన భార్య 'మద్యం' సేవిస్తుంది. భర్త ఇష్టానుసారం ప్రవర్తిస్తుంది. నిజ జీవితంలో ఇది ఎంత జుగుప్సాకరమైన సమస్య" అయితే ఆ సినిమాలో ఈ సన్నివేశమే హైలైట్‌గా నిలిచిపోయింది. నిన్ను చూడనీ... నన్ను పాడనీ.... ఇలా ఉండిపోనీ.... నీదాసినై" అంటూ సాగుతోందీపాట, అంటున్నాడు. ఇంతకీ కళావాచస్పతి గారికి కోపం ఎవరిమీదో.....



ప్రజాస్వామ్యవాదులం కామనీ, ప్రజాస్వామ్యానికి ద్రోహం చేశామనీ ప్రజలు అనుకుంటారు" పిల్ల కాకికి రాజకీయాలేం తెలుసున్నట్లు హేళనగా చెప్పాడు.

"నిజం నిజం! రాజకీయాల్లో మాట తప్పినా పర్వాలేదు గానీ ఆనవాయితీ మాత్రం తప్పకూడదు" తన అనుభవసారాన్ని కాచి వడబోస్తున్నట్టు మరో సభ్యుడు చెప్పాడు.

"అందుచేత ఇతనికి టిక్కెట్టు ఇచ్చి తీరాలి!" సత్తిపండుని చూస్తూ మేధావి తీర్మానించాడు.

"నాకు మాత్రం టిక్కెట్టొద్దు సార్!" సత్తిపండు గట్టిగా అన్నాడు.

"చత్.... నీ గోలేంటి మధ్యలో" గవర్రాజనే కమిటీ సభ్యుడు అదిలించాడు.

"నాగురించి మాట్లాడుతూ మధ్యలో నాగోలేంటి అంటారేంటి? నాకు టిక్కెట్టొద్దు!"

"ససేమిరా వీల్లేదు! నీకు టిక్కెట్టిస్తాం!" గవర్రాజు గట్టిగా అన్నాడు.

"వద్దు!"

"వీల్లేదు! నీపేరు మీద నామినేషన్ వేయించి నిన్ను నిలబెడ్తాం!"

"వద్దంటే వద్దు!"

"ఎక్కువ తక్కువ మాట్లాడకు! నేనసలే మంచోడ్ని కాను... నా నేర చరిత్ర తెలుసుగా... మర్యాదగా టిక్కెట్టు తీసుకొని పో!" గవర్రాజు బెదిరించాడు.

"వద్దు సార్... దయచేసి నన్ను అర్థం చేస్కోని..." అతని మాట పూర్తికాక ముందే గవర్రాజు సత్తిపండు చొక్కాపట్టి చింపుతూ

"ఏయ్! ఏమనుకొంటున్నావ్? నీకు పార్టీ టిక్కెట్ ఖాయం! గెలవటం డబుల్ ఖాయం! ఆ తర్వాత మినిస్ట్రీ నిఖార్సుగా ఖాయం!" తీవ్రంగా చెప్పాడు. అది వినగానే తన చొక్కాని మరింత చింపుకొంటూ

## 'కోటా మాట'

**నూ**తన ప్రసాద్ తర్వాత వెలుగులోకి వచ్చిన కోటా కేరక్టర్ ఆర్టిస్ట్‌గా బాగా ఎస్టాబ్లిష్ అయ్యాడు. అయితే సెట్‌లో మాత్రం హడావుడికి తక్కువేం లేదు. కబుర్లే కబుర్లు. మీరు రాజకీయాల్లోకొచ్చినా మాటలు తగ్గించుకోలేదు అని అడిగితే భలేవారండీ... నా మాటల వలనే రాజకీయాల్లోకి రాగలిగాను. ఇప్పుడు తగ్గించుకుంటే ఎలా ? అంటూ ఎదురు ప్రశ్న వేశారు.

"అంత మాట అనకండి సార్! మంత్రినయితే ఒత్తిళ్ళు తట్టుకోలేక చచ్చిపోతాను సార్!" సత్తిపండు ఏడవసాగాడు. ఇంతలోనే మినిస్ట్రీ అన్నమాటని హనుమంతు అన్న మరో కమిటీ సభ్యుడు విన్నాడు. అతగాడికి ఎప్పట్నించో తన బామర్దికి జిల్లా కోటా క్రింద మినిస్ట్రీ ఇప్పించాలనుకొంటున్నాడు. ఒక వేళ ఈ సత్తిపండు గానీ మినిస్ట్రీ కొట్టేస్తే తన వర్గానికి ఛాన్స్ పోతుందనిపించి - "అయినా టిక్కెట్టు ఇవ్వొచ్చుగానీ మినిస్ట్రీ సంగతి అప్పుడే చెప్పటానికి వీల్లేదు! అంతగా కావాలంటే మా బామర్ది ఉన్నాడు." హనుమంతు అన్నాడు. ఆ మాటకి అసలే ఆవేశంలో ఉన్న గవర్రాజు చెయ్యిపైకెత్తి

"మధ్యలో నువ్వు మాట్లాడబాక - పొడిచేస్తా!" పళ్ళునూరుతూ చెప్పాడు.

"నువ్వేంట్రా పొడిసేది... ఆడు నామడిసి" అంటూ భాస్కర్రెడ్డి అనే మరో సభ్యుడు గవర్రాజు మీదకి లేచాడు. హనుమంతు అతన్ని వారిస్తూ ప్రక్కకి లాగాడు. దాంతో గవర్రాజు మీదకి లేచాడు. హనుమంతు అతన్ని వారిస్తూ ప్రక్కకి లాగాడు. దాంతో గవర్రాజు ఉగ్రుడయిపోయి కుర్చీ పైకి లేపాడు. అలా అక్కడ మూడో ప్రపంచ సంగ్రామం ఆరంభమయింది.

ఎవర్ని ఎవరు తిడుతున్నారో... ఎవర్ని ఎవరెందుకు కొడుతున్నారో అర్థంకానంతగా సీన్ రసవత్తరంగా మారిపోయింది. కాస్సేపు చూశాక

"ఆగండి!" సత్తిపండు గట్టిగా అరిచేడు. ఆ అరుపుకి జుట్లు జుట్లు పట్టుకొని కొట్టుకుంటున్న వాళ్ళంతా ఎక్కడికక్కడ ఆగిపోయారు.

"నాగోలేమైనా వింటారా లేక అలానే కొట్టుకుంటారా?" ఆవేశంగా అరిచాడు. అందరూ నిశ్శబ్దంగా అతన్ని చూశారు. సత్తిపండు అధ్యక్షుడి కేసి తిరిగి

"మీరంతా అనుకుంటున్నట్టు ఎమ్మెల్యే ప్రసూనలక్ష్మి మొగుడ్ని నేను కాదు సార్!" అన్నాడు. ఒక్కసారిగా అందరూ తృళ్ళిపడ్డారు. "ఏమిటి?" అధ్యక్షుడి గొంతు వణికింది. "అవున్సార్! నిజానికి ఆమె మొగుడ్ని నేను కాదు సార్!"

"నువ్వు కాదా మరెవరు?"

"రాజు!"

"రాజా... వాడెవడు?"

"వాడు కాదు సార్... అది!"

"ఆ.... అదా?" అధ్యక్షుడి నోటెమ్మట మాట రాలేదు. అతనీమధ్యే విదేశాలు వెళ్ళొచ్చాడు. అక్కడ ఆడవాళ్ళు ఆడవాళ్ళని ప్రేమించటం, పెళ్ళిళ్ళు చేస్కోవటం గురించి విన్నాడు, చదివాడు, కొండకచొ చూశాడు! కొంపదీసి ఈ సంస్కృతి అప్పుడే అమెరికా నుంచి ఆంధ్రా దాకా పాకిందా?

"విషయం ఏమిటో సరిగ్గా చెప్పి ఆనక ఏడ్వవయ్యా బాబూ."

అధ్యక్షుడు విసుగ్గా అనగానే సత్తిపండు చిరిగిపోయిన చొక్కా నుంచి పీలిక లాగి కళ్ళు ముక్కు తుడుచుకుంటూ

"చెప్తాను సార్! చెప్తాను. నా గుండెల్లో ఎన్నో ఏళ్ళుగా రగులుతున్న రహస్యాన్ని ఈ రోజు చెప్తాను సార్!" అంటూ శూన్యంలోకి దిగులుగా చూస్తూ ఇలా చెప్పసాగాడు.

"రాజు అంటే చనిపోయిన మీ ఎమ్మెల్యే ప్రసూనగారికి ఎంతో ఇష్టం! రోజూ ఎంతో ప్రేమగా అన్నం పెట్టేది. ఒళ్ళంతా నిమురుతూ రాత్రిళ్ళు నన్ను పక్కలోకి రానివ్వకుండా దాన్నే తన పక్కన పడుకోబెట్టుకొనేది! ప్రజల సమస్యల్ని తనెలా పరిష్కరిస్తున్నదీ దాంతో కబుర్లు చెప్పేది! అధికార పర్యటనల్లో వెంటబెట్టుకుని మరీ తిరిగేది! అందిరతోను రాజునే తన అసలు మొగుడ్నని గర్వంగా చెప్పేది! ఒక్క మాటలో చెప్పాలంటే ప్రాణం కన్నా మిన్నగా చూసుకొనేది! ఈ విషయం నియోజకవర్గంలో అందరికీ తెలుసునుసార్! ఇప్పుడుమీరు దానికి టిక్కెట్టివ్వక నాకిస్తే, జనం రాళ్ళతో కుక్కని కొట్టినట్టు నన్నుకొట్టి చంపేస్తారు సార్! ఇంతకన్నా మీరిచ్చే ఆ పార్టీ టిక్కెట్టేదో ఆ కుక్కకే ఇస్తే బెటర్ కదా సార్!"

"ఆ.... కుక్కకా??" అధ్యక్షుడు ఉలిక్కిపడ్డాడు.

"అవున్సార్! రాజు అంటే ఎవరనుకుంటున్నారు? కుక్క సార్!"

"కుక్కా?!"

"కుక్కా నక్కా అని పదిసార్లు అనబాకండి సార్! దాని పలుకుబడి, ప్రతిష్ట నియోజకవర్గంలో మరెవరికీ లేదు సార్! మీరు టిక్కెట్టిచ్చినా ఇవ్వకపోయినా అది గెలవటం ఖాయం సార్! కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ మీ పార్టీ టిక్కెట్టు మాత్రం నాకు ఇవ్వకండి సార్! కుక్క చావు చస్తాను!!" వణికిపోతూ సత్తిపండు బైటికెళ్ళిపోయాడు.

అధ్యక్షుడితో సహా అందరూ నోరు తెరుచుకుని చూస్తుండిపోయారు! ❋